

విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన మంత్రి గొట్టిపాటి


వైఎస్ఆర్
# కడప వార్త
తెలుగు జాతీయ దినపత్రిక





శనివారం 23 మే 2026


## ప్రజా సమస్యల పరిష్కారమే జనతా వారధి లక్ష్యం

### నేచర్ వెల్ఫేర్ కౌన్సిల్ కడప జిల్లా చైర్మన్ పవన్ కుమార్

కడప కార్పొరేషన్ మే 22 ప్రభాతవార్త:



ప్రజా సమస్యల పరిష్కారమే జనతా వారధి లక్ష్యమని నేచర్ వెల్ఫేర్ కౌన్సిల్, కడప జిల్లా చైర్మన్ బత్తల పవన్ కుమార్ పేర్కొన్నారు. కడపలోని జిల్లా బిజెపి కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన జనతా వారిది కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసి వివిధ సమస్యలపై ప్రజల నుండి వినతులను స్వీకరించి, సమస్యల పరిష్కారానికై సంబంధిత అధికారుల దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కారానికి కృషి చేశారు. ఈ కార్యక్రమంలో జనతా వారధి జిల్లా కన్వీనర్లు లక్ష్మణరావు, రామ సుబ్బారెడ్డి, డివిజన్ కన్వీనర్ సుబ్బారెడ్డి, సురేష్ కుమార్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఊటీ శ్రీనివాసులు పాల్గొన్నారు.

## దార్శనికత, నమ్మకం, వేగానికి ప్రతిరూపం

# సేల్ సోలార్ ప్రాజెక్టు

- మా బ్రాండ్ జాబ్ క్రియేషన్... మీ బ్రాండ్ గొడ్డలి..
- బ్రాండ్ సీబీఎన్ వల్లే ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి పరుగులు
- మాటిచ్చి చేతల్లో చూపే నాయకత్వంవల్లే పెట్టుబడుల వెల్లువ
- క్లీన్ ఎనర్జీ వినియోగించడమే కాదు... దేశానికి ఎగుమతి చేస్తాం
- సేల్ సోలార్ ప్రాజెక్టు ప్రారంభోత్సవ సభలో మంత్రి నారా లోకేష్







జమ్మలమడుగు మే 22 ప్రభాతవార్త:

ఈరోజు కేవలం ఒక సోలార్ విద్యుత్ ప్రాజెక్ట్ ప్రారంభోత్సవం మాత్రమే కాదు, దార్శనికత, నమ్మకం, వేగం, కార్యనిర్వహణ కలగలిసిన వేడుక అని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేష్ పేర్కొన్నారు. జమ్మలమడుగు నియోజకవర్గం కొండాపురం మండలం టి.కొండూరు గ్రామంలో రూ.3వేలకోట్లతో నిర్మించిన సుఖ్ బీర్ ఆగ్రో ఎనర్జీ లిమిటెడ్ వారి 600 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్టులను మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ మా నాన్న ఉత్తరం రాశారు మా తాత కల కన్నారు.. నేను ఆత్మలతో మాట్లాడాను అంటే నమ్మే వాళ్ళు ఎవరు లేరు బ్రదర్. మా బ్రాండ్ జాబ్ క్రియేషన్... మీ బ్రాండ్ గొడ్డలి." రెండింటికీ ఎంతో తేడా ఉందని అన్నారు.

### రాష్ట్రం చూపు.. జమ్మలమడుగు వైపు..

మంత్రి లోకేష్ మాట్లాడుతూ రికార్డ్ టైమ్‌లో సేల్ ప్రాజెక్ట్ పూర్తి అయింది. ఇది స్థానిక రైతుల విజయం, జమ్మలమడుగు యువత విజయం. మీ సహకారం వల్లనే ఈ ప్రాజెక్ట్ 11 నెలల్లో పూర్తి అయింది. రాష్ట్రం మొతం జమ్మలమడుగు వైపు చూస్తోంది. ఈరోజు ఇతర నియోజకవర్గాల వాళ్ళు మాకు కూడా ఇటువంటి కంపెనీలు వస్తే బాగుంటుంది అనుకుంటున్నారు. ఇక్కడ మెగా సోలార్ పార్క్ ఏర్పాటు చేసింది మనమే. ఇప్పుడు శీతినిలి తీసుకువచ్చింది మనమే. అదానీ, చింతా గ్రీన్, జెన్‌కో – NTPC పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్ట్‌లు తీసుకొచ్చింది మనమే. సేల్ రావడం వల్ల రైతులకు లబ్ధి జరిగింది, యువతకు ఉద్యోగాలు వచ్చాయి. కంపెనీలు తీసుకురావాలన్నా, ఉద్యోగాలు కల్పించాలన్నా అది ఒక్క మన బ్రాండ్ సీబీఎన్‌కి మాత్రమే సాధ్యమని అన్నారు.

### విజయానికి మూడు మెట్లు..

పెట్టుబడుల సాధన, పరిశ్రమల స్థాపన, ఉద్యోగాల కల్పనలో ఏపీ విజయానికి ముఖ్యమైన మూడు కారణాలున్నాయి. అవి ఏంటంటే.. మొదటిది బ్రాండ్ సీబీఎన్. పెట్టుబడిదారులు ఇప్పుడు మేము ఎంత త్వరగా ఆంధ్రప్రదేశ్‌కు రాగలం?" అని అడుగుతున్నారు. ఎందుకంటే, ఇచ్చిన మాటను చేతల్లో చూపే నాయకత్వంతో నిర్మితమైన ఆంధ్రప్రదేశ్ నేడు ఒక గ్లోబల్ బ్రాండ్‌గా ఎదిగింది. రెండవది స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్. మేము స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ను నమ్ముతాం. నిర్ణయాలు వేగంగా తీసుకుని, ప్రాజెక్టులు సకాలంలో పూర్తి చేసినప్పుడే విధానాలకు విలువ ఉంటుంది. ఈ ప్రాజెక్టే అందుకు నిదర్శనం. ప్రాజెక్ట్ భూమిపూజ నుండి ప్రారంభోత్సవం వరకు రికార్డు స్థాయిలో 11 నెలల్లో పూర్తయింది. మూడవది డబుల్ ఇంజిన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వ మద్దతుతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రస్థానం మరింత వేగవంతమైంది. మాది డబుల్‌ఇంజిన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్. రాష్ట్రప్రభుత్వ దార్శనికతకు కేంద్ర ప్రభుత్వ మద్దతు తోడైనప్పుడు అభివృద్ధి పరుగులు పెడుతుంది.

### ప్రపంచంతో పోటీపడే ఎకోసిస్టమ్ నిర్మాణం..

ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఎనర్జీ, సాఫ్ట్‌వేర్, డ్రోన్‌లు, ఫుడ్ ప్రాసెసింగ్, ఫార్మా, అధునాతన తయారీ వంటి రంగాల్లో 22 ప్రత్యేక గ్రోత్ క్లస్టర్లను నిర్మిస్తోంది. ఆధునిక ఆర్థిక వృద్ధి ఎకోసిస్టమ్స్, స్పెషలైజేషన్, ఆవిష్కరణల ద్వారానే సాధ్యమవుతుంది. ఆంధ్రప్రదేశ్, భారత ప్రభుత్వం కలిసి భవిష్యత్తు కోసం ప్రపంచవ్యాప్తంగా పోటీపడగల ఎకోసిస్టమ్స్‌ను నిర్మిస్తున్నాయి. సేల్ నాయకత్వంతో మొట్టమొదటి సంభాషణ నాకు ఇప్పటికీ గుర్తుంది. ఢిల్లీలో ఒక టెలికాం ఆపరేటర్ల సంఘం సమావేశం సందర్భంగా జరిగింది. అది పునరుత్పాదక ఇంధనానికి సంబంధించిన సమావేశం కూడా కాదు. కానీ ఆరోజు ఆంధ్రప్రదేశ్‌లో పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులను నిర్మించాలనే తమ ప్రణాళికల గురించి శీతినిలి నాయకత్వం ఎంతో ఉద్వేగంగా మాట్లాడింది. వారి ఉద్దేశాన్ని నేను వెంటనే గ్రహించాను. రెన్యువబుల్ ఎనర్జీలో ఫలితాలను సాధించాలన్న సేల్ సంస్థ దీర్ఘకాలిక ఆలోచన, వారి తపనను నేను పసిగట్టగలిగాను.

### స్థానిక సమాజంతో కలసి ముందడుగు..

పంజాబ్ లీడర్ షిప్ నేతృత్వంలో పనిచేస్తున్న ఢిల్లీకి చెందిన ఒక కంపెనీ ఆంధ్రప్రదేశ్‌లో కార్యకలాపాలు నిర్వహించగలదా? అనే ప్రశ్న నాలో మెదిలింది. సేల్ బృందం అమరావతికి వచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని, నన్ను కలిశారు. క్షేత్రస్థాయిలో పనిచేయడానికి సిద్ధమై, స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికతో రావడం నా ప్రశ్నకు జవాబు దొరికింది. సేల్ బృందం చక్కగా స్థానిక సమాజం, ప్రజలతో మమేకమయ్యారు. క్షేత్రస్థాయిలో గ్రామస్థులు, రైతులు, స్థానిక యంత్రాంగం, ఇంజనీర్లు, కార్మికులు, అధికారులతో కలిసికట్టుగా పనిచేశారు. వారు క్షేత్రస్థాయికి వచ్చి, వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకొని, స్థానికుల సహకారంతో ముందుకు సాగారు. ఆ స్ఫూర్తే ఈ ప్రాజెక్టును విజయవంతం చేసింది.

ఈ ఒక్క ప్రాజెక్ట్ ద్వారానే ఏటా సుమారు 11 లక్షల టన్నుల కర్బన ఉద్గారాలను నివారించవచ్చని అంచనా. ఇక్కడ ఉత్పత్తి అయ్యే స్వచ్ఛమైన విద్యుత్, సోలార్ ఎనర్జీ కార్పోరేషన్ ఆఫ్ ఇండియాతో కుదిరిన 25 ఏళ్ల విద్యుత్ కొనుగోలు ఒప్పందం ప్రకారం జాతీయ గ్రిడ్‌లోకి సరఫరా అవుతుంది. ఈ విద్యుత్ గుజరాత్‌తో సహా ఇతర రాష్ట్రాలకు కూడా ఉపయోగపడుతుంది. ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు కేవలం క్లీన్ ఎనర్జీని వినియోగించడమే కాదు, భారతదేశానికి ఎగుమతి చేసే రాష్ట్రంగా ఎదుగుతోంది. భారతదేశ హరిత ఇంధన విప్లవానికి నాయకత్వం వహించడానికి ఆంధ్రప్రదేశ్ సిద్ధంగా ఉంది. శీతినిలి బృందం మొత్తానికి, ముఖ్యంగా పంజాబ్ నుండి వచ్చిన మన సోదర సోదరీమణులకు నేను చెప్పేది ఒక్కటే."తుస్సీ కమాల్ కర్ దిట్టా...చక్ దే ఫట్టే!" ఆంధ్రప్రదేశ్ మిమ్మల్ని కుటుంబ సభ్యులుగా


2వ పేజీలో


## స్వీయ రక్షణకు ఉపయోగపడే క్రీడ తేక్వాండో : ఏఎస్పి విభూకృష్ణ

ప్రొద్దుటూరు మే 22 ప్రభాతవార్త

ప్రధానంగా స్వీయ రక్షణకు ఉపయోగపడేదే టేక్వాండో క్రీడ అని ఏఎస్పీ విభూకృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం మొదటి జాతీయస్థాయి థైక్వాండో ఓపెన్ ఛాంపియన్సిప్ పోటీలను ఆర్గనైజింగ్ సభ్యులు నలీం మరియు మై స్పేస్ ఆధ్వర్యంలో స్థానిక ఇంటర్నేషనల్ ఫంక్షన్ హాల్ లో ఏపీ వక్ఫ్ బోర్డ్ రాష్ట్ర డైరెక్టర్ జాకీర్ అహమ్మద్ తో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఏఎస్పీ, టూ టౌన్ సిఐ వంశీనాథ్, ఎస్సై మహబూబ్ బాష లు రెఫరీలను పరిచయం చేసుకుని చిన్నారుల మధ్య పోటీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ దాదాపు 12 రాష్ట్రాల క్రీడాకారులను ఒక వేదిక పైకి తేవడం ఆనందకరమని, తొలి జాతీయస్థాయి థైక్వాండో పోటీలకు ప్రొద్దుటూరు వేదిక కావడం శుభపరిణామమన్నారు. థైక్వాండో ఒక ఆత్మరక్షణ క్రీడ అని, ఆడవారికి చాలా ప్రయోజనకరం. అమ్మాయిలు ఈ క్రీడ నేర్చుకోవాలని సూచించారు. యువతలో వున్న శక్తిని, నైపుణ్యాన్ని మంచి వైపు తీసుకెళ్లాలని, ఈ క్రీడను మీరు కెరీర్ గా మలుచుకోక పోయినా నేర్చుకోవాలని వివరించారు. థైక్వాండో కామన్వెల్త్ గోల్డ్ మెడలిస్ట్ టూ టౌన్ ఎస్సై మహబూబ్ బాష మాట్లాడుతూ తాను థైక్వాండో క్రీడాకారున్నే అని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఏ రంగంలో అయినా లక్ష్యాన్ని నమ్మి సాధన చేస్తే విజయం సాధించవచ్చని వివరించారు. ఓటమి విజయానికి తొలి మెట్టని, ఓటమి కారణంగా క్రీడాకారులు క్రుంగి పోరాదని సూచించారు. తల్లిదండ్రులు చిన్నారులను క్రీడల్లో ప్రోత్సహించాలని తెలిపారు. టూ టౌన్ సిఐ వంశీనాథ్ మాట్లాడుతూ తమ ఎస్సై మహబూబ్ బాష థైక్వాండో ఛాంపియన్ అని, ఈ కార్యక్రమానికి తమనన ఆహ్వానించినపుడే తనకు తెలిసిందన్నారు. తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎంత వుంటే చిన్నారులు అంతగా సాధన చేయగలరని వివరించారు. వక్ఫ్ బోర్డు డైరెక్టర్ బేపారి జాకీర్ మాట్లాడుతూ పాదం పిడికిలి కలిసిన కలే థైక్వాండో అని, 2000 ఒలంపిక్స్ లో ఈ కలను ఆమోదించి, ప్రవేశపెట్టారని, భారత్ నుంచి కూడా ఈ క్రీడలో క్రీడాకారులు పోటీలలో పాల్గొంటున్నారని వివరించారు. సలీం, అతని టీం ప్రొద్దుటూరుకు థైక్వాండో క్రీడను ప్రవేశపెట్టారని తెలిపారు. టూ టౌన్ ఎస్సై మహబూబ్ బాష ను ఆదర్శంగా తీసుకుని చిన్నారులు ముందుకెల్లాలని సూచించారు. శారీరక దృఢత్వం, ఆత్మ రక్షణకు పనికొచ్చే కల అన్నారు. ఆర్గనైజింగ్ మెంబర్ సలీం మాట్లాడుతూ థైక్వాండో క్రీడను ప్రొద్దుటూరు, పరిసర ప్రాంతాల్లో ప్రోత్సహించేందుకే ఈ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని తెలిపారు. యూత్ థైక్వాండో అసోసియేషన్, రాష్ట్ర థైక్వాండో అకాడమీ ద్వారా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ప్రొద్దుటూరు యువతకు ఈ క్రీడ గురించి అవగాహన కల్పించి, ఈ క్రీడ వైపు ఆకర్షితులయ్యే లక్ష్యంతో నిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు. దాదాపు 12 రాష్ట్రాల నుండి క్రీడాకారులు విచ్చేశారని, 3 రోజుల ఈవెంట్ అని, పాల్గొన్న క్రీడాకారులకు, తల్లిదండ్రులకు, కోచ్, రెఫరీ లకు భోజన, వసతి సదుపాయం కల్పించామని



వివరించారు. కార్యక్రమంలో కోచ్ హరి, చిన్నారుల థైక్వాండో ప్రదర్శన, నటరాజ కళాక్షేత్రం చిన్నారుల నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో యూత్ థైక్వాండో అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రదీప్ కుమార్, సాయ్ కోచ్ సోమేశ్వర రావు చౌహాన్, యూత్ థైక్వాండో అసోసియేషన్ ఏపీ ఛైర్మన్ మోహన్ కృష్ణ, యూత్ థైక్వాండో అసోసియేషన్ తెలంగాణ ఛైర్మన్ రమేష్, తెలంగాణ మెంబర్ రాంబాబు, కడప థైక్వాండో సీనియర్ కోచ్ మాస్టర్ ఉదయ్, డైరెక్టర్ మై స్పేస్ థైక్వాండో అకాడమీ ఛీప్ కోచ్ మహబూబ్ బాష, సీనియర్ కోచ్ హరి, ఏపీ యూత్ థైక్వాండో అసోసియేషన్ వైస్ ఛైర్మన్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన పోలేరమ్మ జాతర

బద్వేలు, మే 22, ప్రభాతవార్త

బద్వేలు పట్టణంలో శుక్రవారం నుంచి ప్రారంభమైన పోలేరమ్మ జాతర మొదటి రోజు ఘనంగా ముగిసింది. ఇందులో భాగంగా చల్ల బువ్వ కార్యక్రమం నిర్వహించి భక్తులు తమ భక్తిని చాటుకున్నారు. అలాగే శని, ఆది వారాలలో మూడు రోజులపాటు ఈ కార్యక్రమం కొనసాగించి ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకి బోనాలతో మైదుకూరు రోడ్డు నందు గల గాలి దేవర పోలేరమ్మ గుడి దగ్గరకు అంగరంగ వైభవంగా జాతర కి రావాలని ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. కావున అందరూ వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



## రాకాసి గాలులకు అరటి తోటలు నేలమట్టం

### లింగాల మండలంలో 317 హెక్టార్లలో పంట నష్టం

### రూ.3.42 కోట్ల మేర నష్టం అంచనా... ఆదుకోవాలంటూ రైతుల వేడుకోలు

పులివెందుల మే 23 ప్రభాతవార్త :

నియోజకవర్గంలోనీ లింగాల మండలంలో గురువారం అర్ధరాత్రి వీచిన రాకాసి గాలులు రైతన్నల ఆశలను ఛిద్రము చేశాయి. మండల పరిధిలోని మురారిచింతల, తాతిరెడ్డిపల్లి, గుణకణపల్లి తదితర గ్రామాలతో పాటు పలు గ్రామాల్లో వందల ఎకరాల్లో సాగుచేసిన అరటి తోటలు నేలకొరిగాయి. మొన్నటి వరకు పశ్చిమ ఆసియా దేశాల మధ్య జరిగిన యుద్ధ ప్రభావంతో ఎగుమతులు ఆగిపోవడంతో అరటి ధరలు మూడు వేలు రూపాయల కంటే తక్కువకు పడిపోవడంతో అరటి సాగు రైతులు పెట్టుబడి రాక అప్పుల ఊబిలోకి పడిపోయాడు. ఆ బాధ నుంచి కోలుకోక ముందే పుండు మీద కారం చలినట్టు ఒక్కసారిగా వీచిన భారీ ఈదురుగాలులకు పంట పూర్తిగా దెబ్బతినడంతో రైతు కుటుంబాలు తీవ్ర ఆందోళనకు గురయ్యాయి. అప్పులు చేసి సాగు చేసిన పంట కళ్లముందే నేలమట్టం కావడంతో బాధిత రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు. విషయం తెలుసుకున్న





గుణకనపల్లిలో దెబ్బతిన్న అరటిపంట, గాలులకు నేలకొరిగిన అరటిపంట

ఉద్యానవన శాఖ అధికారులు యుద్ధప్రాతిపదికన గ్రామాల్లో పర్యటించి నష్టాన్ని అంచనా వేశారు. ప్రాథమిక నివేదికల ప్రకారం మండలంలో మొత్తం 317 హెక్టార్లలో అరటి పంట దెబ్బతిన్నట్లు గుర్తించారు. హెక్టారుకు సుమారు రూ.2.50 లక్షల చొప్పున మొత్తం రూ.3 కోట్ల 42 లక్షల 50 వేల మేర నష్టం వాటిల్లినట్లు అధికారులు అంచనా వేశారు. ఈ నివేదికలను ప్రభుత్వానికి పంపినట్లు తెలిపారు. ఇప్పటికే సాగు ఖర్చులు, ఎరువులు, కార్మిక వ్యయాలతో తీవ్ర ఆర్థిక భారం మోస్తున్న రైతులకు ఈ ప్రకృతి విపత్తు మరింత దెబ్బతీసిందని స్థానికులు పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపోయిన రైతులకు తక్షణ ఆర్థిక సహాయం అందించాలని బాధిత రైతులు అధికారులను వేడుకుంటున్నారు.

## అరిచేతిలో వైకుంఠం... యువతను మింగేస్తున్న మొబైల్ మోజు



నందలూరు , మే 22 ప్రభాతవార్త:

నేటి ఆధునిక ప్రపంచంలో సాంకేతికత అభివృద్ధితో సెల్‌ఫోన్ ప్రతి మనిషి జీవితంలో భాగమైపోయింది. ఒకప్పుడు అవసరానికి మాత్రమే ఉపయోగించిన మొబైల్ ఫోన్, ఇప్పుడు యువత జీవితాన్నే నియంత్రించే స్థాయికి చేరింది. ఉదయం కళ్లు తెరిచిన దగ్గర నుంచి రాత్రి నిద్రపోయే వరకు మొబైల్‌కే పరిమితమవుతున్న పరిస్థితి సమాజంలో ఆందోళన కలిగిస్తోంది.

ముఖ్యంగా యువత సోషల్ మీడియా, ఆన్‌లైన్ గేమ్స్, రీల్స్, షార్ట్ వీడియోల మోజులో పడి చదువులు, ఉద్యోగ లక్ష్యాలు, కుటుంబ బాధ్యతలను నిరక్ష్యం చేస్తున్నారని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గంటల తరబడి ఫోన్ వినియోగించడం వల్ల మానసిక ఒత్తిడి, నిద్రలేమి, ఏకాగ్రత లోపం, కంటి సమస్యలు వంటి ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయి.

అంతేకాకుండా మొబైల్ ద్వారా చెడు అలవాట్లు, చెడు వ్యసనాలకు యువత బానిసలవుతున్నారని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్, అసభ్యకర కంటెంట్, ప్రమాదకర సోషల్ మీడియా ట్రెండ్స్ యువత భవిష్యత్తును


4వ పేజీలో





# దార్శనికత, నమ్మకం, వేగానికి ప్రతిరూపం

# సేల్ సోలార్ ప్రాజెక్టు





స్వాగతిస్తోంది. క్రమశిక్షణ, పట్టుదల, వేగంతో ఎలా సాధించగలమో మీరు ఆచరణా త్మకంగా నిరూపించారు. ఈ ప్రాజెక్టు నిర్మాణ సమయంలోనే 1,000 మందికి పైగా కార్మికులు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగఉపాధి లభించింది. వీరిలో 80 శాతం మంది స్థానికులే. వీరి ఆదాయాలు మెరుగయ్యాయి. చుట్టుపక్కల గ్రామాల్లో ఆర్థిక కార్యకలాపాలు విస్తరించాయి. అన్నింటికన్నా ముఖ్యంగా, దీర్ఘకాలిక లీజు ఒప్పందాల ద్వారా 760 మంది రైతులు, వారి కుటుంబాలు లబ్ధి పొందాయి. వ్యవసాయ వ్యర్థాల నుంచి విద్యుత్‌రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ వ్యర్థాల నుండి దాదాపు 200 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసేవి SAEL ప్రాజెక్టుల్లో భాగంగా ఉన్నాయి. ఇవి రైతులకు అదనపు ఆదాయ అవకాశాలను కల్పిస్తాయి. పునరుత్పాదక ఇంధన రంగంలో ఇవి వేలాది ఉద్యోగాలను సృష్టిస్తాయి.మరిన్ని పెట్టుబడుల కోసం ఎదురుచూస్తున్నాం SAEL బృందం వారి రాబోయే ఐపీవో ప్రయాణంలో, భారత దేశం అంతటా వారి భవిష్యత్ విస్తరణ ప్రణాళికలలో గొప్ప విజయం సాధించాలని ఆకాంక్షిస్తున్నాం. నిరాటంకమైన కార్యకలాపాలు, భవిష్యత్ విస్తరణ కోసం మన స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా యంత్రాంగం, సంబంధిత శాఖలన్నీ పూర్తి మద్దతును కొనసాగించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. SAEL సంస్థకు ఏ మద్దతు కావాలన్నా నేను ఒక్క వాట్సాప్ కాల్ దూరంలోనే ఉంటానని మంత్రి లోకేష్ భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, జిల్లా ఇన్ చార్జ్ మంత్రి సవిత, కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, సేల్ కోఫౌండర్ డైరెక్టర్ సుఖ్ భీర్ సింగ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సీఈవో లక్షిత్ ఆవ్లా, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, జమ్మలమడుగు టీడీపీ ఇంఛార్జ్ భూపేష్ రెడ్డి పాల్గొన్నారు.





## స్త్రీ శక్తి పట్ల,మహిళా సాధికారత పట్ల టిడిపికి చిత్తశుద్ధి లేదు

### మహిళా సాధికారత పట్ల చిత్తశుద్ధి ఉన్న ఏకైక పార్టీ కాంగ్రెస్. డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి

**వేంపల్లె మే 22 ప్రభాతవార్త**

స్త్రీ శక్తి థీమ్ తో మహానాడు నిర్వహించాలని టిడిపి నిర్ణయించడం హాస్యాస్పదమని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. శుక్రవారం వేంపల్లిలో తులసి రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ మహిళా సాధికారత పట్ల టిడిపికి ఏ మాత్రం చిత్తశుద్ధి లేదని,మహిళల పట్ల టిడిపి కపట ప్రేమ పలకపోస్తుందని అన్నారు. మహిళా సాధికారత పట్ల చిత్తశుద్ధి ఉన్న ఏకైక పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. ఆడబిడ్డ నిధి పథకం కూటమి సూపర్ సిక్స్ హామీలలో ప్రధానమైన హామీ. 19 59 సంవత్సరాల మధ్య వయసు ఉన్న ప్రతి ఆడ బిడ్డకు నెలకు 1500 రూపాయలు ఆర్థిక సహాయం చేస్తామని టిడిపి కూటమి ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చింది. 23 నెలలు అయినప్పటికీ ఇంత వరకు ఆ హామీ అమలు చేయలేదు. ఇది ఆడబిడ్డలను నమ్మించి మోసగించడమే అవుతుంది. చిత్తశుద్ధి ఉంటే కనీసం మహానాడు లోపల నైనా, మహానాడు సందర్భంగా నైనా ఆడబిడ్డ నిధి పథకాన్ని అమలు చేయాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పాలనలో డ్వాక్రా మహిళలకు ఐదు లక్షల రూపాయల వరకు వడ్డీ లేని రుణాల పథకం అమలు అయ్యేది . వడ్డీ భారం లేని కారణంగా మహిళలు మహారాణులుగా జీవించేవారు. జగన్ పాలనలో ఈ పథకాన్ని మూడు లక్షల రూపాయలకు కుదించారు. వైకాపా ప్రభుత్వ చివరి సంవత్సర కాలంలో అది కూడా అమలు కాలేదు. తాము అధికారంలోకి వస్తే డ్వాక్రా సంఘాలకు 10 లక్షల రూపాయల వరకు వడ్డీలేని రుణాల పథకాన్ని అమలు చేస్తామని కూటమి పార్టీలు హామీ ఇచ్చాయి.కానీ 2024 25 ఆర్థిక సంవత్సరంలో అమలు చేయలేదు. 2025 26 ఆర్థిక సంవత్సరంలో కూడా అమలు చేయలేదు. డ్వాక్రా సంఘాల మహిళలు వడ్డీ భారంతో ఆర్థికంగా చితికి పోతున్నారు. గ్రామీణ బ్యాంకులో13 శాతం వడ్డీ, మిగతా బ్యాంకుల్లో 12 శాతం వడ్డీ. వడ్డీలు చెల్లించలేక డ్వాక్రా మహిళలు రుణగ్రస్తులవుతున్నారు . స్త్రీ శక్తి పట్ల నిజంగా చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఈ పథకాన్ని పెండింగ్ బకాయిలతో సహా అమలు చేయాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పాలనలో బాలికల బంగారు భవిష్యత్తు కోసం బంగారు తల్లి పథకాన్ని అమలు చేయడం జరిగింది . ఈ పథకాన్ని తెలుగుదేశం ప్రభుత్వం, వైకాపా ప్రభుత్వం, కూటమి ప్రభుత్వం ప్రభుత్వం అమలు చేయడం లేదు. టిడిపికి స్త్రీ శక్తి పట్ల నిజంగా చిత్తశుద్ధి ఉంటే వెంటనే బంగారు తల్లి పథకాన్ని పునరుద్ధరించాలని తులసి రెడ్డి విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పాలనలో అమ్మ హస్తం పథకం కింద తొమ్మిది రకాల సరుకులను సబ్సిడీ మీద ప్రతి కుటుంబానికి నెలనెలా అందించేది. ఈ పథకాన్ని టిడిపి, వైకాపా, కూటమి ప్రభుత్వాలు అమలు చేయడం లేదు. తెలుగుదేశం పార్టీకి చిత్తశుద్ధి ఉంటే వెంటనే అమలు చేయాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి కూడా మహిళా సాధికారత కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తూ ఉంది. సరోజినీ నాయుడు, అనీ బీసెంట్, ఇందిరాగాంధీ,సోనియాగాంధీ ఏఐసిసి అధ్యక్షులుగా సేవలందించారు. కాంగ్రెస్ పార్టీ తరఫున శ్రీమతి ప్రతిభా పాటిల్ రాష్ట్రపతిగా, ఇందిరాగాంధీ ప్రధానమంత్రిగా, మీరా కుమార్



లోక్సభ స్పీకర్గా సేవలందించారు.కాంగ్రెస్ పార్టీ తరఫున ఎంతో మంది మహిళలు, గవర్నర్లుగా ముఖ్యమంత్రులుగా పని చేశారు. 1993లోనే 73,74 రాజ్యాంగ సవరణ ద్వారా కాంగ్రెస్ పార్టీ స్థానిక ప్రభుత్వాల్లో 33 శాతం మహిళలకు రిజర్వేషన్లు కల్పించింది, లక్షలాదిమంది మహిళలు కార్పొరేషన్ మేయర్లుగా, మున్సిపల్ చైర్మన్లుగా, జిల్లా పరిషత్ చైర్మన్లుగా, మండల పరిషత్ అధ్యక్షురాలుగా సర్పంచులుగా ఎన్నికయ్యారున్నారు. గ్రామీణ మహిళల సామాజిక, ఆర్థిక సాధికారత కోసం 1982, 83 లోనే కాంగ్రెస్ ప్రభుత్వం దేశవ్యాప్తంగా డ్వాక్రా పథకాన్ని ప్రారంభించింది. పావుల వడ్డీ, సున్నా వడ్డీ పథకాలను అమలు చేసింది. విద్యా ఉద్యోగాలలో 33 మహిళలకు రిజర్వేషన్లు కల్పించింది. అమ్మ హస్తం, బంగారు తల్లి పథకాలను అమలు చేసింది అని తులసి రెడ్డి వివరించారు.

## విశ్రాంత ఉద్యోగుల స్థలాలపై కన్నేసిన అక్రమార్కులు

### కోర్టు తీర్పులున్నా వేధింపులు

**మదనపల్లి క్రైమ్, మే 22 ప్రభాతవార్త.**

ట్రాన్స్‌కో సంస్థలో విధులు నిర్వహిస్తున్న సమయంలో తాము కొనుగోలు చేసిన స్థలాలపై అక్రమార్కులు కన్నేసి, వాటిని కాజేసేందుకు తీవ్ర వేధింపులకు గురిచేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు విశ్రాంత ఉద్యోగులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షుడు చిన్నప్ప మాట్లాడుతూ బండమీదకమ్మపల్లి గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 509/4 లో ఉన్న 5 ఎకరాల స్థలాన్ని ఇండ్ల నిర్మాణాల నిమిత్తం 70 మంది ఉద్యోగులం కలిసి 1993లో చట్టబద్ధంగా కొనుగోలు చేశామని తెలిపారు. తాము ఉద్యోగంలో ఉన్నప్పుడు రూపాయి రూపాయి కూడబెట్టుకుని కొనుగోలు చేసిన ఈ స్థలానికి సంబంధించిన అన్ని ఒరిజినల్ పత్రాలు తమ వద్దే భద్రంగా ఉన్నాయని పేర్కొన్నారు. తమకు భూమి విక్రయించిన కొండుపల్లి నర్సింహులు, కొండుపల్లి గోపాల్ లతో స్థానికంగా ఉండే రామకృష్ణారెడ్డి అనే వ్యక్తి దొంగ జిపిఎ చేయించుకుని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాడని బాధితులు వాపోయారు. ఈ వివాదంపై గతంలోనే తమకు అనుకూలంగా లోక్ అదాలత్ ద్వారా సమస్య పరిష్కారమైందని, సివిల్ కోర్టు ద్వారా శాశ్వత ఇంజక్షన్ ఆర్డర్ కూడా లభించిందని స్పష్టం చేశారు. కోర్టు తీర్పులు తమకు అనుకూలంగా ఉన్నప్పటికీ, రామకృష్ణారెడ్డి తన





అనుచరులతో కలిసి తమను స్థలంలోకి అడుగు పెట్టనివ్వకుండా దౌర్జన్యానికి దిగుతున్నాడని ఆరోపించారు. రామకృష్ణారెడ్డి, అతని అనుచరుల వల్ల తమకు, తమ కుటుంబ సభ్యులకు ప్రాణహాని ఉందని, ఉన్నతాధికారులు వెంటనే స్పందించి బాధితులైన విశ్రాంత ఉద్యోగులకు తగిన రక్షణ కల్పించాలని వారు కోరారు. దౌర్జన్యకారులపై చట్టపరమైన చర్యలు తీసుకుని, తమ స్థలాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో విశ్రాంత ఉద్యోగులు కరుణసాగర్, సుబ్బారావు, నారాయణరెడ్డి, రామచంద్రయ్య, యల్లమ్మ, లలిత, గోపాల్, తిరుమలరాజు, చెంచయ్య, అల్లాబక్షు, ముస్తాఫా, జగన్నాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సర్వమతాలకు అతీతమైనదే త్రైత సిద్ధాంత గ్రంథం : డి.సురమోళి

**తంబళ్లపల్లె మే 22 ప్రభాతవార్త ః**

సర్వ మతాలకు అతీతమైనదే త్రైత సిద్ధాంత గ్రంథమని త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి జ్ఞాన వేదిక నెల్లూరు జిల్లా అధ్యక్షుడు డి.సురమోళి ప్రబోధించారు. శుక్రవారం త్రైత సిద్ధాంత సేవా సమితి ఆధ్వర్యంలో తంబళ్లపల్లె, పరస తోపు, ఎర్రసానిపల్లి, పంచాలమర్రి పంచాయతీలలోని గ్రామాలలో ముమ్మరంగా పర్యటించారు. ఈ సందర్భంగా సర్వ మతాల ప్రజలను ఉద్దేశించి సురమోళి మాట్లాడుతూ ఇంటింటా ప్రధమ దైవ గ్రంథం భగవద్గీత, ద్వితీయ గ్రంథం బైబిల్, తృతీయ గ్రంథం ఖురాన్ అని తెలిపారు. ప్రతి మతంలో ఒకే సిద్ధాంతం ఇమిడి ఉందని అన్ని గ్రంథాలలో ధర్మం ఒకటేనని ఏసుక్రీస్తు ఒక గొప్ప యోగి అని భగవద్గీతలోని కర్మయోగ విధానాన్ని సువార్త వాక్యాలలో తెలియజేసినట్లు చెప్పారు. మత మార్పిడి వలన దైవ సంబంధ పాపం వస్తుందని కేవలం జ్ఞానంను పంచమని యేసు చెప్పాడు అని అందుకు ఆధారాలు కూడా ఉన్నాయన్నారు. ఏ మతంలో ఉన్న వారైనా ఆ మతంలోనే ఉంటూ అన్ని గ్రంథాలు చదువుతూ మనుషులలో దైవత్వాన్ని ఆధ్యాత్మిక తత్వాన్ని పెంపొందించుకోవాలన్నారు. వేరువేరు కాలమాన పరిస్థితులను అనుసరించి దేవుడు మూడు మతాల వారికి మూడు గ్రంథాలను వేరువేరు దేశాలలో జ్ఞాన



గ్రంథాలుగా అందజేసిన చెప్పారు. మత మార్పిడులు మానుకొని ఏ మతం వారైనా వారికి సంబంధించిన గ్రంథాలలో దైవత్వాన్ని గ్రహించి ఆత్మజ్ఞానాన్ని పెంపొందించాలని హితువు పలికారు. ఆయన వెంట త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి సభ్యులు కృష్ణ, వెంకటేష్, రాధ, లక్ష్మయ్య, విజయమ్మ, రమ, కావ్య శ్రీ, కృష్ణ, సుమలత, కీర్తి శ్రీ, అవినాష్, శ్రీదేవి, జ్ఞానేశ్వర్, శేఖర్, సునీత, నరసింహ ప్రసాద్ లు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**దువ్వూరు, మే 22, ప్రభాతవార్త:**

ప్రస్తుతం వాతావరణ పరిస్థితులు మారుతున్నందున పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చింతకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వికసిత అన్నారు. శుక్రవారం చింతకుంట పంచాయతీలోని మహబూబ్ నగర్‌లో ఫ్రై డే డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది ఇంటింటి ఫీవర్ లార్వా సర్వే నిర్వహించడం జరిగింది. వాతావరణంలో వచ్చే ఆకస్మిక మార్పుల వలన ప్రజల ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపుతోందన్నారు. ఉక్కపోత వలన వడదెబ్బ, చర్మ సమస్యలు వస్తాయన్నారు. పాడైపోయిన ఆహారం వల్ల ఫుడ్ పాయిజన్ వస్తుందని అందువల్ల తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. కనీస జాగ్రత్తలు పాటించడం వలన మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందన్నారు. అకాల వర్షం వలన ఇంటి చుట్టు ప్రక్కల గుంతల్లో, పాత టైర్లలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. వడదెబ్బ నుండి తట్టుకునేందుకు ఓఆర్ఎస్ ద్రావణం, నీరు, కొబ్బరి నీళ్ళు, నిమ్మరసం తాగితే ప్రయోజనం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది రాజగోపాల్, శివ గంగరాజు, జనార్దన్ రావు, సౌభాగ్య లక్ష్మి, అరుణకుమారి తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో వాసవి మాతా ప్రాకారోత్సవం

**వేంపల్లి:మే 22 ప్రభాతవార్త**



వేంపల్లెలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో శుక్రవారం శ్రీ వాసవి మాతాకు ఆలయ అర్చకులు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ నేతృత్వంలో పంచామృతాభిషేకం, కుంకుమార్చన తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించామని ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్ తెలిపారు. శుక్రవారం పూజల్లో భాగంగా రాత్రి ఆలయంలో వాసవి మాతను పీఠంపై కొలువు తీర్చి భుజాలపై పెట్టుకుని గర్భగుడి చుట్టూ మంగళ వాయిద్యాలతో ప్రాకారోత్సవం చేశారన్నారు. ఆలయంలో ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో లలితా సహస్రనామావలి, వాసవి అష్టోత్తరాలు పటించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు మిట్టా మోహన్ రావు,ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు రాయవరం సుబ్బు,ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు బచ్చు భాగేశ్వరమ్మ,ఆర్యవైశ్య సంఘం,ఆర్యవైశ్య యువజన సంఘం,శ్రీ వాసవి కళ్యాణ మండపం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ భౌతికకాయానికి ఆర్డీఓ నివాళి

**బద్వేల్ అర్బన్, మే 22 (ప్రభాతవార్త):**



ఇటీవల అకాల మరణం చెందిన తహసీల్దార్ లక్ష్మీనారాయణ భౌతికకాయాన్ని బద్వేల్ ఆర్డీఓ చంద్రమోహన్ సందర్శించి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియజేశారు. అనంతరం ఆర్డీఓ మాట్లాడుతూ బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరపున అందవలసిన అన్ని రకాల ప్రయోజనాలను త్వరితగతిన అందేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. అలాగే రెవెన్యూ అధికారులు, సిబ్బంది, గోపవరం తాసిల్దార్ జీవన్ చంద్రశేఖర్ పలువురు నివాళులర్పించారు,

## బాలుడిని ఆదుకుంటా

**ముద్దనూరు.మే 22 ప్రభాతవార్త:**



మండలంలోని యామవరం గ్రామానికి చెందిన శ్రీ విష్ణు అనే 11 నెలలు బాలుడు జెనెటిక్ మ్యాడ్ అనే ప్రమాదకర వ్యాధి తో బాధపడుతున్నాడని తెలిసి వైద్యలను సంప్రదించగా ఆపరేషన్ నిర్వహిస్తేనే ప్రాణాలతో బతుకుతాడు అని వైద్యులు తెలపడంతో కూలి పని చేసుకుని జీవనం సాగించే వారి కుటుంబ సభ్యులు ఎవరైనా దాతల సహకారంతో ఎలాగైనా తమ బిడ్డను బ్రతికించుకోవాలని చిన్న ఆశతో శుక్రవారం రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ముద్దనూరు మండల పర్యటనలో భాగంగా నాలుగు రోడ్ల కూడలి సమీపంలో కుటుంబ సభ్యులు మంత్రి లోకేష్ ను కలిసి తమ బాబు కు ఆదుకొని ప్రాణ బిక్ష పెట్టాలని కోరగా సానుకూలంగా స్పందించి అన్ని విధాల ఆదుకుంటానని హామీ ఇచ్చినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## సీడీసీప జీవీఎస్సిఎస్ గ్రౌండ్స్ నందు హోరా హోరీగా సీపీఎల్ 2 క్రికెట్ పోటీలు



**వాల్మీకిపురం మే 22 ప్రభాతవార్త:**

వాల్మీకి పురం మర్రిపాడు రోడ్ నందు గల సీడీసీప జీవీఎస్సిఎస్ క్రికెట్ గ్రౌండ్ లో 12వ రోజు ఉదయం హైపెరియన్, ఎన్ కే స్పోర్ట్స్ జట్లమధ్య మ్యాచ్ జరగగా మొదట బ్యాటింగ్ చేసిన ఎన్ కే స్పోర్ట్స్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లు కు 186 పరుగులు చేసింది. ఇందులో హైపెరియన్ ప్లేయర్ సల్మాన్ 4 ఓవర్ల లకు 30 పరుగులు ఇచ్చి 3 వికెట్లు తీశారు. తరువాత బ్యాటింగ్ దిగిన హైపెరియన్ జట్టు. 18.3 ఓవర్ల కు 4 వికెట్ ల తేడా తో 191 పరుగులు చేసి టార్గెట్ చేధించింది . సోహన్ రెడ్డి 45 బాల్స్ లో 83 పరుగులు తర్వాత జయంత్ రెడ్డి 23 బాల్స్ 53 పరుగులు చేశారు. ఇందులో బ్యాటింగ్ లో రాణించిన హైపెరియన్ బ్యాట్స్ మెన్ సోహన్ రెడ్డికి మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు,ట్రోఫీ నీ వాల్మీకిపురం ఏంపీడీఓ మనోహర్ రాజు, పంచాయతీ ఈఓ రవీంద్రనాథ్ అందజేశారు. మధ్యాహ్నం రెండవ మ్యాచ్ స్పార్టన్ వారియర్స్ మరియు ఆదిత్య బిఆర్ జట్ల మ్యాచ్ ప్రారంభం అయినది. ఇందులో టాస్ కు ముఖ్య అతిథిగా వాల్మీకిపురం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సి టీ స్వామి పాల్గొని టాస్ వేయడం జరిగినది. ఇందులో ఆదిత్య బిఆర్ జట్టు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. ముందుగా బ్యాటింగ్ చేసిన ఆదిత్య బిఆర్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో4 వికెట్లు కోల్పోయి 214 బారీ పరుగులు చేసి స్పార్టన్ వారియర్స్ కు 215 పరుగులు టార్గెట్ నిర్దేశించింది. ఇందులో రెడ్డి రుషీల్ 59 బంతుల్లో 95 పరుగులు చేసి నాట్ ఔట్ గా నిలిచారు. 215 పరుగుల లక్ష్యయ చేదనలో స్పార్టన్ వారియర్స్ 18.5 ఓవర్లలో 104 పరుగులు మాత్రమే చేసి ఆల్లౌట్ అయినది. దీనితో. 110 పరుగుల విజయాన్ని ఆదిత్య బిఆర్ జట్టు అందుకుంది. దీనిలో మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ గా 71 పరుగులు మరియు 2 వికెట్ లు తీసిన తేజ రెడ్డి కి బ్రాడ్ కాస్ట్ 24 లెన్స్ సీఈఓ, డైరెక్టర్ రాంబాబు. హైపెరియన్ ఓనర్ వెంకట చరణ్ తేజ ట్రోఫీ నీ అందించారు.

## భూ సమస్యపై నారా లోకేష్‌కు విన్నవించిన రైతులు

**గోపవరం. మే 22 ప్రభార్తవార్త.**



గోపవరం మండలం మడకలవారిపల్లికి చెందిన ముంపు రైతులు బత్తలపల్లి కృష్ణారెడ్డి, సింగముల మల్లెం కొండారెడ్డి (సిమెంటు కొండారెడ్డి) లు కడపకు విచ్చేసిన రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ను కలిసి తమ భూ సమస్యలను వినిపించారు.రైతులు తెలిపిన వివరాల ప్రకారం, గత మూడు సంవత్సరాలుగా తమ పొలాలు మరియు పొలం మధ్యలో ఉన్న రూపరాంపేట వంటకాలవ పరిధిలోని సర్వే నెంబర్ 1007 నందు సుమారు మూడు ఎకరాల భూమిని కొంతమంది రాజకీయ నాయకులు రెవెన్యూ అధికారుల సహకారంతో ఆక్రమించుకున్నారని ఆరోపించారు. ఈ భూమి విలువ సుమారు రూ.15 కోట్ల వరకు ఉంటుందని పేర్కొన్నారు.ఈ సమస్యపై పలుమార్లు జిల్లా కలెక్టర్, ఆర్డీఓ, ఎమ్మార్వోలను కలిసి 813 బ్లాక్ హద్దులు మరియు తమ పొలాల హద్దులు నిర్ధారించాలని కోరినా అధికారులు స్పందించలేదని రైతులు వాపోయారు. హద్దులు నిర్ధారిస్తే ఆక్రమణ విషయం వెలుగులోకి వస్తుందని భావించి కావాలనే ఆలస్యం చేస్తున్నారని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.అలాగే గతంలో జిల్లా, డివిజన్ స్థాయి సర్వేయర్లు చేసిన సర్వేలకు ప్రస్తుతం మండల సర్వేయర్ చేస్తున్న సర్వేలకు సుమారు 30 అడుగుల వ్యత్యాసం ఉందని రైతులు ఆరోపించారు. ఈ విషయమైమంత్రి వద్ద ఫిర్యాదు చేశారు.రైతుల వినతిపై స్పందించిన మంత్రి నారా లోకేష్, వెంటనే జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## అర్హులైన వారు ఓటుహక్కు కోల్పోకుండా చూడాలి

### వైకాపా నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

**మదనపల్లె, మే 22 ప్రభాతవార్త :**

అర్హులైన వారు ఓటుహక్కు కోల్పోకుండా బిఎల్ఏలు అప్రమత్తంతో వ్యవహరించాలని వైఎస్ఆర్ సిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని సదుం మండలం ఎర్రాతివారిపల్లెలో స్పెషల్ ఇంటన్సివ్ రివిజన్ అవగాహన సదస్సు పార్టీ రీజనల్ కోఆర్డినేటర్, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన నిస్సార్‌అహ్మద్ మాట్లాడుతూ బూత్‌లెవల్ ఏజెంట్లు అప్రమత్తంతో వ్యవహరించడం ద్వారా అర్హులైన ఓటర్లు తమ ఓటుహక్కు కోల్పోకుండా ఉంటారని తెలిపారు. బూత్‌లెవల్ ఏజెంటుకు పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా ఓటరు జాబిత సమరణ ప్రక్రియ, ఓటర్ల వివరాల ధృవీకరణ, కొత్త ఓటర్ల నమోదు, తొలగింపులు, మార్పులు వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. పార్టీ బలోపేతానికి బిఎల్ఏల పాత్ర ఎంతో కీలకమన్నారు. ప్రభుత్వ బిఎల్ఓలతో కలసి అప్రమత్తంగా పనిచేసి వాస్తవ ఓటర్లు తమ ఓటును కోల్పోకుండా చూడాలని వివరించారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటర్ల జాబితా పారదర్శకంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కిశోర బాలికలకు అవగాహన కార్యక్రమం విజయవంతం



కిశోర బాలికలకు అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజర్ అరుంధతి

**కలికిరి, మే 22, ప్రభాతవార్త:**

మండలంలోని 14 గ్రామ పంచాయతీల్లో వాల్మీకిపురం ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారిణి భారతి పర్యవేక్షణలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అరుంధతి, రెడ్డి సత్తాజ్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు విజయవంతంగా జరుగుతున్నాయి. కిశోర వికాసం-సమ్మర్ క్యాంప్‌లో భాగంగా కిశోర బాలికలకు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు. శుక్రవారం పత్తేగడ పంచాయతీ సచివాలయంలో కిశోర బాలికలకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అరుంధతి కిశోర బాలికలకు బ్యాంక్ ఖాతా, పొదుపు మరియు సేవింగ్స్‌పై అవగాహన కల్పించారు. కిశోర బాలికలు చిన్న వయసు నుంచే పొదుపు చేయడం అలవాటు చేసుకోవాలన్నారు. తాము పొదుపు చేసుకున్న నగదును తల్లిదండ్రులకు అవసరమున్నప్పుడు వారికి అండగా నిలవాలని సూచించారు. కిశోర బాలికలకు ఆరోగ్య స్థితిగతులపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ అంగన్‌వాడీ కార్యకర్తలు, గ్రామస్థులు, కిశోర బాలికల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఊటూరు వద్ద భక్తి శ్రద్ధలతో రామకోటి



**చౌడేపల్లి, మే 22 ప్రభాతవార్త**

మండలంలోని పెద్దయల్లకుంట్ల పంచాయతీ ఊటూరు వద్దగల అభయాంజనేయస్వామి ఆలయంలో భక్తి శ్రద్ధలతో రామకోటిని నిర్వహించారు. ఊటూరు, రాచవారిపల్లి గ్రామస్తుల ఆధ్వర్యంలో గువ్వకుంట మలుపులో వున్న అభయాంజనేయస్వామి ఆలయంలో విశేష పూజలు జరిగాయి. రామ నామంతో రాత్రంతా ఆ ప్రాంత భక్తులు భక్తి పారవశ్యంతో స్వామివారికి మొక్కులు చెల్లించారు. లోకం సుభిక్షింగా వుండాలన్న సంకల్పంతో కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు భోజన వసతి కల్పించారు.

# ఎక్స్‌పైరీ తేదీ చూస్తున్నారా?



మార్కెట్లో ఏ వస్తువు కొన్నా.. దానిపై తయారీ తేదీ, గడువు తేదీలు కచ్చితంగా రాసుంటాయి. అవి ఎప్పుడు తయారయ్యాయి? ఎంతకాలం వరకు వినియోగించడానికి సురక్షితం? అనే విషయాల్ని ఇవి తెలియజేస్తాయి. అయితే వీటితో పాటు షెల్ఫ్‌లైఫ్/ యూజ్ బై అని కూడా కొన్నిటి మీద రాసుంటుంది. చాలామంది ఇది, గడువు తేదీ ఒకటేనేమో అని పొరబడుతుంటారు. కానీ ఈ రెండింటికీ స్వల్ప వ్యత్యాసం ఉందంటున్నారు నిపుణులు. లేబుల్‌ని సునిశితంగా పరిశీలిస్తే ఆ తేడాను ఇట్టే పసి గట్టేయచ్చంటున్నారు. మరి, అదేంటో తెలుసుకుందాం..

**రెండాంటి మధ్య తేదా ఏంటంటే...** మార్కెట్లో కొనే ఉత్పత్తులపై తయారీ, గడువు తేదీలు ఉంటాయన్న విషయం తెలిసిందే! అయితే వీటితో పాటు షెల్ఫ్‌లైఫ్‌ని కూడా ఆయా సంస్థలు లేబుల్‌పై పేర్కొంటాయి. కానీ ఇది, గడువు తేదీ ఒకటేనేమోనని అనుకుంటారు కొందరు. అయితే ఈ రెండింటి మధ్య స్వల్ప వ్యత్యాసం ఉందంటున్నారు నిపుణులు.

**గడువు తేదీ అంటే...** ఒక ఉత్పత్తిని ఎన్ని రోజుల తర్వాత అస్సలు వాడకూడదో తెలియజేసే కాల పరిమితి. ఆ తర్వాత దాని ప్రభావం తగ్గిపోవడమే కాదు.. అది హానికరం కూడా అని దీని అర్థం.

**అదే షెల్ఫ్ లైఫ్ విషయానికొస్తే..** ఉత్పత్తిని తెరిచిన తర్వాత.. దాని లేబుల్‌పై పొందుపరిచిన నియమ నిబంధనలకు అనుగుణంగా సరైన నాణ్యతా ప్రమాణాలతో దాన్ని నిల్వ చేయడం/భద్రపరచడం చేస్తే అది ఎంత కాలం సురక్షితంగా ఉంటుందని తెలియజేసే సూచిక ఇది.

ఉదాహరణకు 12ఎం అని ఉంటే.. దానికి 12 నెలల షెల్ఫ్ లైఫ్ ఉందని అర్థం! సాధారణంగా దీన్ని ఉత్పత్తిపై 'యూజ్ బై' లేదా సెల్ బై అనే పదాలతో సూచిస్తారు.

షెల్ఫ్ లైఫ్ దాటినప్పుడు ఒకవేళ గడువు తేదీ మీరకపోయినా ఆయా ఉత్పత్తుల్ని వాడకపోవడమే మంచిదంటున్నారు నిపుణులు. ఆహారం, మందులు, కాస్మెటిక్స్. వంటి ఉత్పత్తుల్ని ఉపయోగించే క్రమంలో ఈ రెండు తేదీల్ని దృష్టిలో పెట్టుకోవడం ముఖ్యమంటున్నారు. తద్వారా ఆహారం, అందంపై ప్రతికూల ప్రభావం పడకుండా జాగ్రత్తపడచ్చంటున్నారు.

**నిల్వ చేయడమూ ముఖ్యమే!...** అయితే మార్కెట్లో కొన్ని ఉత్పత్తి ఏదైనా సరే.. వాటిపై పేర్కొన్న గడువు, షెల్ఫ్ లైఫ్ తేదీలకు అనుగుణంగా మన్నాలంటే దాన్ని నిల్వ చేసే లేదంటే భద్రపరిచే విషయంలో తగిన జాగ్రత్తలు



తీసుకోవాలంటున్నారు నిపుణులు. లేదంటే వాటి నాణ్యత తగ్గిపోయే ఆస్కారం ఉందంటున్నారు ఇందులోసం ఆయా ఉత్పత్తులపై పేర్కొన్న లేబుల్స్‌ని సునిశితంగా పరిశీలించాలంటున్నారు. ఉదా: ఫ్రిజ్‌లో పెట్టే ఉత్పత్తుల్ని లేబుల్‌పై పేర్కొన్న ఉష్ణోగ్రత వద్ద భద్రపరచడం ముఖ్యం అలాగే ఆహారం, మందుల్ని ఫ్రిజ్‌లో లేదంటే బయట ఉంచినా.. సరైన నిల్వ ప్రమాణాల్ని పాటించాలి. □

# కృత్రిమ కాళ్లతో యోగా పాఠాలు !

భవిష్యత్తుపై ఎన్నో కలలు.. వాటిని సాకారం చేసుకోవాలనే ఆలోచనలతో ఆమె జీవితం అందంగా సాగిపోతోంది. అప్పుడే దురదృష్టవశాత్తూ ఓ ప్రమాదంలో తన రెండు కాళ్లనూ కోల్పోయింది. ఇలాంటి పరిస్థితుల్లో ఎవరైనా అయితే, నిరాశలో కూరుకుపోతారు. జీవితం ఇక ముగిసి పోయిందనుకుంటారు. కానీ, హైదరాబాద్‌కి చెందిన అర్పితా రాయ్ మాత్రం కృత్రిమ కాళ్ల సాయంతో లేచి నిలబడటమే కాదు.. యోగాసనాలూ వేస్తోంది. శిక్షకురాలిగా మారి పదిమందికీ నేర్పిస్తోంది. ఆ స్ఫూర్తి ప్రయాణాన్ని తెలుసుకుందాం.



కాళ్లు తడవకుండా సముద్రాన్నీ, కన్నీళ్లు కార్చకుండా జీవితాన్నీ దాటలేం.. మరి కష్టమొచ్చిందని జీవన ప్రయాణాన్ని ఆపేస్తే ఎలా? అందుకే, రోడ్డు ప్రమాదంతో ఒక్కసారిగా నా బతుకే తలకిందులైన ఆత్మవిశ్వాసాన్ని కోల్పోలేదు. రెండు కాళ్లూ లేకపోయినా నా అంతట నేను లేచి నిలబడగలుగుతున్నా. యోగా టీచర్‌గా మారి మరెంతో మంది జీవితాల్లో స్ఫూర్తి నింపాలనే లక్ష్యంతో సాగుతున్నా. మా స్వస్థలం పశ్చిమ్ బెంగాల్ రాష్ట్రంలోని బ్యారక్‌పూర్. కోల్‌కతాకు 30 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది మా ఊరు. 2006 ఏప్రిల్ 21. ఆ రోజు సాయంత్రం ఇంటికి అవసరమైన సరకులు తేవాలని స్నేహితుడి బండి మీద బయలుదేరా. ఇక కాసేపట్లో గమ్యం చేరుకుంటాం అనుకుంటుండగా వేగంగా వచ్చిన ఓ బైక్ మమ్మల్ని గుద్దేసింది. ఆ వేగానికి రోడ్డు మీద పడిపోయాం. ఆ వెనకే వస్తోన్న లారీ నా రెండు కాళ్లమీదుగా వెళ్లడంతో నుజ్జయి పోయాయి. వెంటనే ఓ హాస్పిటల్‌కి తీసుకెళ్తే ప్రాథమిక చికిత్స చేసి, పెద్దాసుపత్రికి పంపించారు. అయితే, రెండు కాళ్లకూ ఆపరేషన్ చేయాలంటే లక్షల్లో డబ్బులు కావాలన్నారు. నాకంటే ఏడాది పెద్దయిన అన్నయ్యే మా కుటుంబానికి ఆధారం. చాలా కష్టపడితేనే కానీ డబ్బులు సర్దుబాటు కాలేదు. ఇందుకు పన్నెండు రోజుల సమయం పట్టింది. ఈలోగా గాంగ్రిన్ ఇన్ఫెక్షన్ ఎనభై శాతం ఒంటికి పాకేసింది. వాస్తవానికి ప్రమాదం జరిగిన వెంటనే శస్త్రచికిత్స చేస్తే ఒక కాలైనా ఉండేదేమో! కానీ రెండు కాళ్లూ మోకాలి కింది వరకూ తీసేయాల్సి వచ్చింది. మత్తు దిగాక విషయం తెలిసి గుండెలవిసేలా ఏడ్చా. కానీ, ఫలితం ఉండదని అర్థ మైంది. ఆపై నాలుగు నెలలకు ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యా.

**ఎవరి మీదా ఆధారపడొద్దని...** అందరు ఆడపిల్లల్లానే నాకూ కొన్ని కలలు ఉండేవి. ఎయిర్ హోస్టెస్‌గానో, మోడల్‌గానో రాణించాలని అనుకునేదాన్ని. ఆ దిశగా దారులు వేసుకుంటోన్న సమయంలోనే ఈ యాక్సిడెంట్ అంతా తలకిందులైంది. కొందరు జాలి చూపించేవారు. ఇంకొందరేమో నేనెప్పటికీ కుటుంబానికి భారమే అంటూ నిట్టూర్పులు విడిచేవారు. ఇవన్నీ నా మనసుకి బాధ కలిగించేవి. అయినా, ఎన్నాళ్లిలా ఏడుస్తూ కూర్చుంటా.. అందుకే నెమ్మదిగా వాస్తవాన్ని అంగీకరించడం మొదలుపెట్టా. వైద్యులు నా శరీరాకృతి దెబ్బతినకుండా ఉండటానికి రోజూ ఓ గంట నిలబడమన్నారు. పంటిబిగువునన బాధను భరిస్తూ చాలా కష్టంగా అలవరుచుకున్నా. మామూలు మనిషిని కావడానికి చక్రాల కుర్చీలోనే వెళ్లి ఉద్యోగ ప్రయత్నాలు చేశా. చివరికి ఓ కాల్ సెంటర్‌లో చేరా. నాకు ఇతరులపై ఆధారపడటం ఇష్టం ఉండేది కాదు. దీనికోసం నా శరీరం ఫ్లెక్సిబుల్‌గా ఉండాలని భావించా. ఇందుకు యోగా ఉపయోగపడు తుందని చెప్పడంతో కృత్రిమ కాళ్లతో సాధన చేయడం ప్రారంభించా.



**ఫొటోల్లో కాళ్లు కనిపించకుండా..** అంతా నీవల్ల కాదన్నారు. కానీ, ప్రయత్నలోపం ఉండకూడదని గట్టిగాఅనుకున్నా. మొదట చిన్నగా ఆరంభించా. ఆపై కిష్టమై ఆసనాలూ వేయగలిగా. కొన్ని భంగిమ్మర వేయడం సాధారణ వ్యక్తులకైనా కష్టమే. అలాంటి వాటిపైనా నేను పట్టు సాధించగలగడం చూసి అంతా ఆశ్చర్యపోయేవారు. వాటిని ఇన్‌స్టాలో పోస్ట్ చేసేదాన్ని కొత్తల్లో నా కాళ్లు కనిపించకుండా స్కర్ట్‌లు, వదులు పానయంటు వేసుకుని ఉన్న ఫొటోలను మాత్రమే క్రాప్ చేసి అప్‌లోడ్ చేసేదాన్ని కానీ, తరవాత నన్ను నేను అంగీకరించగలిగితేనే ఇతరులూ ఇష్టపడతారని అర్థం చేసుకున్నా. అంతా అభినందించడంతో నాలో మరింత ఉత్సాహం వచ్చింది. నేనూ ఇతరులకూ బోధించ గలనన్న నమ్మకం వచ్చాక ఉపాధ్యాయ కోర్సులు చేశా. తరవాత యోగా టీచర్ ఉద్యోగం కోసం హైదరాబాద్ వచ్చి స్థిరపడ్డా. అలా 2019 నుంచి ఔత్సాహికులకు యోగా పాఠాలు నేర్పించడం ఆరంభించా. ఒకరిద్దరితో మొదలైన ఈ తరగతుల్లో కొవిడ్ ముందు నాటికి ఇద్దరు దివ్యాంగులతో సహా పాతికమంది విద్యార్థులు ఉండేవారు. వారీ విషయాన్ని మరికొంతమందితో చెప్పడంతో క్రమంగా ఆసంఖ్యపెరిగింది. అయితే, నేనిప్పుడు వినియోగిస్తున్న కృత్రిమ కాళ్లు మాన్యువల్ రకాలు. మైక్రోప్రాసెసర్, అండ్ అడ్వాన్స్‌డ్ లింబ్స్ ఖరీదైనవి కావడంతో ఇప్పటివరకూ కొనుక్కోలేక పోయా. భవిష్యత్తులో వాటి సాయంతో మరిన్ని అద్భుత ప్రయోగాలు చేయగలుగుతానని నమ్ముతున్నా. మరో పక్క యోగా సైకాలజీ, గైడెడ్ మెడిటేషన్, స్ట్రెస్ మేనేజ్‌మెంట్ వంటి కోర్సులు పూర్తి చేశా. ఓ కార్పొరేట్ కంపెనీలో ఫుల్‌టైమ్ ఉద్యోగం చేస్తున్నా. మరో పక్క సాధారణ వ్యక్తులతో పాటు ప్రత్యేక అవసరాలున్న చిన్నారులూ, దివ్యాంగులు, కృత్రిమ కాళ్లతో నడిచే వ్యక్తుల కోసం ప్రత్యేకంగా తరగతులు నిర్వహిస్తున్నా. సెంట్రల్ రిజర్వ్‌డ్ పోలీస్‌ఫోర్స్ (సిఆర్‌పిఎఫ్) పోలీసులకూ వర్క్‌షాపులు నిర్వహించా. దేశవిదేశాల్లోని వారికీ ఆన్‌లైన్ కాలేజీ, యోగా సమావేశాల్లో మోటివేషన్

# వానల్లో పెద్దవాళ్ల కోసం !

ఇంట్లో అమ్మమ్మ, నాన్నమ్మ, తాతయ్యల ఆరోగ్యాన్ని ఎప్పటికప్పుడు మారుతున్న సీజన్ తగ్గట్లుగా జాగ్రత్తలు తీసుకొంటూ పరిరక్షించాలి. వర్షాకాలంలో వారినెలా సంరక్షించాలో చూద్దాం.

✦ కాచి చల్లార్చిన లేదా గోరువెచ్చని నీటిని తరచూ తీసుకోవడం అలవాటు చేయాలి. సాధారణ వర్షా కాలంలో నీటి ద్వారా కలరా, టైఫాయిడ్, డయేరియా వంటి అనారోగ్యాలు దరి చేరే ప్రమాదం ఉంది. దీని నిరోధించాంటే వేడి నీటిని మాత్రమే తాగాలి. స్నానానికి కూడా గోరువెచ్చని నీటిని ఏర్పాటు చేయాలి. అత్యవసర పరిస్థితుల్లో బయటకు వెళ్లాల్సి వస్తే గొడుగు ఉండాలి. రయిన్‌కోటు వంటి ఏర్పాట్లు ఉండేలా జాగ్రత్త పడాలి.

✦ వ్యాధులెక్కువగా ప్రబలే సీజన్ కావడవంతో వ్యాధినిరోధక శక్తిని పెంచేలా ఆహారాన్ని అందించాలి. వాతావరణంలో మార్పులు, అతి చల్లదనం. తరచూ చినుకుల్లో తడవడంవల్ల జలుబు, జ్వరం దగ్గు బాధిస్తాయి. వీటికి దూరంగా ఉంచాలంటే గింజధాన్యాలు, పోషక విలువలు ఉన్న ఆహారాన్ని అందించాలి. వాతావరణంలో మార్పులు అతి చల్లదనం, తరచూ చినుకుల్లో తడవడంవల్ల జలుబు, జ్వరం, దగ్గు బాధిస్తాయి. వీటికి దూరంగా ఉంచాలంటే గింజధాన్యాలు, పోషక విలువలు ఉన్న ఆహారాన్ని ఇవ్వాలి. తీపి, నూనె పదార్థాలు, ప్రాసెస్డ్ ఫుడ్‌కు దూరంగా ఉంచాలి. ఇంటి భోజనానికి పెద్దపీట వేసేలా చూడాలి. తాజా పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు సహా పీచు ఎక్కువగా ఉండే ఆహారానికి ప్రాధాన్యతనివ్వాలి. దీంతో జీర్ణశక్తి మెరుగుపడుతుంది. త్వరగా అనారోగ్యాలు దరిచేరవు.

✦ వీరు విశ్రాంతి తీసుకునే గది, దాని చుట్టుపక్కల పరిశుభ్రంగా ఉండాలి. గదికి సమీపంలో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తపడాలి. లేదంటే వాటిపై దోమలు పెరిగే ప్రాదం ఉంది. గదిలో వెలుతు ఉండేలా చూడాలి. ఇండోర్ ప్లాంట్స్ పెంపకం మంచిది. వీరు నిద్రపోయే గది వెచ్చగా ఉంటే రక్తప్రసరణ మెరుగ్గా ఉంటుంది. దోమ లెక్కువగా ఉండే ప్రాంతమైతే ఈ సీజన్ లో కిటికీలకు నెట్ వేయడం మంచిది. లేదంటే దోమకాటు కూడా తీవ్ర అనారోగ్యాలకు దారి తీస్తుంది. □



# ఆకుకూరల గంజి



అద్భుత రుచి ఆకు కూరల్లో రాణి లాంటిది బచ్చలి. ఇది ఏ కాలంలోనైనా దొరుకుతుంది. కనుక ఎప్పుడంటే అప్పుడు తినొచ్చు. మనం పప్పు, టొమాటోలతో కలిపి చేస్తే.. వేరే వేరే రాష్ట్రాల్లో వేరేవేరే విధాల్లో వండుతారు. ఉత్తరాఖండ్ వాసులు 'కాఫులీ' పేరుతో చేస్తారు. పేరు బాగుంది కదూ! రుచీ సూపరే. ఎలా చేస్తారంటే. . కడాయిలో రెండు చెంచాల నూనె వేసి.. వేడయ్యాక.. ఆవాలు, ఎండుమిర్చి కచ్చాపచ్చా దంచిన వెల్లుల్లి వేయాలి. ఆవాలు చిటపటలాడాక. ఉల్లిపాయ ముక్కలు, ఉప్పు, బచ్చలికూర పేస్టు వేయాలి. కాస్త వేగాక.. రెండు చెంచాల నెయ్యి వేయాలి. కాస్త వేయించి.. రెండు చెంచాల గంజి పోయాలి. దగ్గరగా అయ్యాక.. తగినంత కారం, ఉప్పు వేసి.. ఇంకో నిమిషం ఉంచి దించేయాలి. అందులో అర కప్పు మీగడ వేస్తే.. ఘుమఘుమలాడే 'కాఫులీ' సిద్ధమై పోతుంది. ఇది అన్నం, రొట్టెలు.. ఎందులోకైనా బాగుంటుంది. ఇదెంతో ఆరోగ్యకరమైన వంటకం అంటారు ఆహార నిపుణులు. రుచీ, ఆరోగ్యం రెండూ కావాలంటే ఇలాంటివి తింటుండాలి. పైగా చేయడం కూడా చాలా తేలిక. నచ్చితే మీరూ చేసి చూడండి. □

# లుక్ మార్చేద్దామా !

యువత అంటేనే సరదాలు, ఫ్యాషన్‌లు. తరచూ ఏదో ఒక పార్టీ ఉండనే ఉంటుంది. ఇలాంటప్పుడు అందరిలోనూ స్టైలిష్‌గా కనిపించాలని చేసే ప్రయత్నాలు ఒక్కోసారి సంతృప్తినివ్వవు. ఇలాంటప్పుడు ఈ చిట్కాలు పాటించి చూడమంటున్నారు నిపుణులు.

◆ పార్టీలకు ఎప్పుడూ ఒకే తరహా డ్రెస్సింగ్ స్టైల్ కచ్చితంగా బోర్ కొట్టేస్తుంది. ఫ్యాషన్ ట్రెండ్స్‌లో కాలానుగుణంగా వచ్చే మార్పుల్ని పసిగడితే చాలు. మీరు అప్‌టూడేట్‌గా ఉన్నట్లే. రానున్నవన్నీ వానలే కాబట్టి కాస్త ముదురు రంగుల్ని పూల డిజైన్లనీ ఎంచుకోండి. ఇవి పగటి పూటకైతే బాగుంటాయి. సంప్రదాయ కార్యక్రమాలకు పెప్లమ్ టాప్ లాంగ్ స్కర్ట్ చక్కటి ఎంపిక. రాత్రిళ్లు జరిగే వేడుకల్లో బ్లాక్ కో ఆర్డ్ సెట్ ధరించి గోల్డ్ మెటాలిక్ బెల్ట్ పెట్టేస్తే చాలు. మీ లుక్ అదుర్స్. లేదంటే గోల్డ్, సిల్వర్ షైనింగ్ లాంగ్‌గౌన్, దానికి జతగా లాంగ్ ఫ్లోరల్ ప్రింటెడ్ టాప్ కూడా వేసుకోవచ్చు.



◆ చాలామంది దుస్తుల మీద పెట్టిన శ్రద్ధ చెప్పుల మీద పెట్టరు. మీరూ ఆ తరహానే అయితే మారాలినసందే. వస్త్రధారణకు తగ్గట్టుగా చెప్పులను ఎంపిక చేసుకోవాలి. ప్యాంటు, షార్టులు వేసుకున్నప్పుడు బూట్లు, స్నీకర్స్ బాగుంటాయి. అలాగే డ్రెస్‌ల మీదకు హీల్స్ బాగా నప్పుతాయి. మీరు కట్టుకున్నవి సంప్రదాయ రకాలైతే జ్యూతీలకు మించినవి లేవు.

◆ దుస్తులెంత ఆకర్షణీయంగా ఉన్నా.. కాస్తయినా మేకప్ చేసుకోకపోతే ఇబ్బందే ఇప్పుడు గ్లాసీ, నేచురల్ మేకప్‌లే ట్రెండ్. వాటికోసం సింపుల్ ప్రొడక్ట్స్ వచ్చేశాయి. అలాంటివి ఎంచుకోండి అలాగే పెదాలకు లిఫ్‌స్టిక్, కళ్లకుకాజల్ మాత్రం మరచిపోకండి. □

# వీర హనుమ

సామర్థ్యం రామభక్త హనుమంతుడికి మాత్రమే ఉందని అందుకు పురికొల్పారు. ఇక మారుతి తన శక్తిని మననం చేసుకుని, వానరులకు ధైర్యం కలిగించేలా మహా రూపం ధరించాడు. ఒక దూత పాటించాల్సిన ఉత్తమ లక్షణాలను సముద్రాన్ని దాటడంలో చూపాడు. అతిథ్యం స్వీకరించమని కోరిన మైనాకుణ్ణి సున్నితంగానే తిరస్కరించి, ఆపై దీవించి సంతృప్తిపరిచాడు. కార్యదక్షతను పరీక్షించడానికి వచ్చిన నాగమాత సురసు యుక్తితో మెప్పించి ఆశీర్వాదం పొందాడు. తన వేగాన్ని నిరోధించబోయిన సింహికను సంహరించాడు. లంకలో అడ్డొచ్చిన లంకినిని దండించి, సీతమ్మ చెంతకు వెళ్లాడు. చూడగానే కంగారు పడక ఆమేనని తెల్చుకుని ధైర్యమిచ్చేలా శుభవచనాలు పలికాడు. శ్రీరాముడి దూతనని పరిచయం చేసుకుని రామయ్య గుర్తులు చెప్పి సీతమ్మ ఆశలకు జీవం పోశాడు. ఆమె వెలిబుచ్చిన సంశయాలకు చాలా వినయంగా 'అమ్మా! ఇటువంటి పనులకు అతి మామూలువారిని పంపిస్తారు. అతి సామాన్యుణ్ణి నేను. సుగ్రీవుడి దగ్గర నాకంటే అధికులు, నాతో సమానులు ఉన్నారే గానీ నాకంటే తక్కువ ఎవరూ లేరు. త్వరలోనే రామలక్ష్మణులు వానరసేన సమేతంగా లంకపై దండెత్తి రావణ సంహారం చేస్తారని సీతమ్మకు భరోసా కలిగించాడు. కార్యసాధనుడు ఎలా ఉండాలో చూపించాడు. రావణాసురుడి పుత్రుణ్ణి, మంత్రి ప్రహస్తుడి కుమారుణ్ణి అడ్డొచ్చిన వారిని సంహరించాడు. చాకచక్యంగా వ్యవహరించి రామణసభకు చేరుకుని లంకేశుడుకి రామ హెచ్చరికలు వినిపించి, రాక్షసుల ఆగడాలను తిప్పికొట్టి మరొక్కసారి సీతమ్మకు అభయం కల్పించాడు. ఆమె ఆశీర్వాదం తీసుకుని ఇవతలి ఒడ్డుకు చేరుకున్నాడు. 'చూశాను సీతమ్మను'.. అనే ఒక్క మాటతో జాంబవ, సుగ్రీవ, అంగద వానర సైన్యానికి ఉత్సాహం కలిగించి, రామలక్ష్మణులకు ఉపశమనం కలిగించాడు. ఇలా సుందరకాండలో అడుగడుగునా వీరత్వం, సమయస్ఫూర్తి, వినయవిధేయుతలు ప్రదర్శించి వినయ విధేయ వీర హనుమగా నిలిచాడు. □

ఆధ్యాత్మికం

# నీటి పరి శుభ్రతకు ..



తాగ డానికి, వంటకు ఉపయోగించే నీళ్ల పరిశుభ్రంగా ఉంటేసగం జబ్బులు రావు. నీటి కాలుష్యాన్ని నివారించడానికి వాటర్ క్యాన్ తెప్పించుకుంటాం కదా! దానికి వాటర్ డిస్పెన్సర్ బిగిస్తే నీళ్ల పరిశుభ్రంగా ఉంటాయి. వంపడం తేలికవు తుంది. పనయ్యాక తీసి ఇంకోదానికి అమర్చవచ్చు. ఇది మేలురకం ప్లాస్టిక్‌తో రూపొందిచ్చారు హానికరం కాదు. దీన్ని శుభ్రపరచ డమూ సులువే.

# ఆరోగ్యానికి 'సూపర్ సిక్స్'

**ఆహారం ప్రపంచంలో అత్యున్నతమైనవిగా. సూపర్‌ఫుడ్స్‌కి పేరు. అసలు వీటిని ఎవరు, ఎప్పుడు ప్రచారంలోకి తెచ్చారో తెలియదు కానీ ఈ జాబితాలో చాలానే ఉన్నాయి. అకైబెర్రీ, అవకాడో, కాలే, మాచా వంటివి ఎక్కువగా ఆదరణ పొందుతున్నాయి. వీటిల్లో విటమిన్లు, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్లు వంటి పోషకాలు పుష్కలం. అయితే, అదే స్థాయిలో న్యూట్రియంట్లను నింపుకొన్ని దేశీయన సూపర్‌ఫుడ్స్ ఏంటో చూద్దాం.**

**సూపర్‌ఫుడ్స్..** ఈ మధ్యకాలంలో బాగా వినబడుతోన్న పదం. వీటిల్లో పోషకాలు పుష్కలంగా ఉంటాయనీ, దీర్ఘకాలిక వ్యాధుల్ని అదుపులో ఉంచుతాయనీ చెబుతున్నారు. అలాంటి వాటిల్లో ఎక్కువగా విదేశీ రకాలే కనిపిస్తున్నాయి కానీ, వాటికి దేశీయ ప్రత్యామ్నాయాలూ ఉన్నాయంటారు పోషక నిపుణులు.

**అకై బెర్రీ-ఉసిరి..** చూడడానికి అచ్చం నల్లనద్రాక్షలా ఉండే అకై బెర్రీ, ఉసిరి రెండు ఒకే రకమైన ఆరోగ్య ప్రయోజనాలు కలిగి ఉన్న శక్తివంతమైన సూపర్‌ఫుడ్‌లు. విటమిన్ సి నిల్వల్లో అకై బెర్రీని మించిన ప్రయోజకారి ఉసిరి. దీంతో పాటు యాంటీ ఆక్సిడెంట్లు, పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. పైగా ఉసిరిలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీవైరల్ లక్షణాలూ నిండుగా ఉంటాయి. ఇది దీర్ఘకాలిక వ్యాధుల్నే కాదు.. కాలేయ ఆరోగ్యం, అధికబరువుని తగ్గించడంలోనూ కీలకంగా పనిచేస్తుంది.






**మాచా మునగ ...** మాచా అనేది నీడలో పెరిగే లేత తేయాకుని సంప్రదాయ పద్ధతుల్లో చేసే పొడి. తీపి, చేదు, వగరు కలగలిపిన రుచిలో ఉండే దీనిలో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువ. ఇవి సెల్ డ్యామేజీని నిరోధించడంతోపాటు వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించడంలోనూ కీలకంగా పనిచేస్తాయి. దీనికి భారతీయ ప్రత్యామ్నాయాన్ని మునగాకు అందిస్తుంది. ఇందులో కీలక విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లతో పాటు తోణ శక్తినిందించే గుణాలూ ఎక్కువే. అందుకే దీన్ని పోషకాల పవర్‌హౌస్ అని పిలుస్తారు.

**చియా సీడ్స్-సబ్జాగింజలు..** చియా గింజల్నే మెక్సికన్ సీడ్స్ అని కూడా అంటారు. వీటిల్లో ఫైబర్, ఒమేగా-3 సమృద్ధిగా ఉంటాయి. ఒంట్లో వ్యాధినిరోధకతను పెంచుతాయి. ఈ గింజలు జిగురుగా ఉండటం వల్ల వీటినెక్కువగా స్మూతీలు, సాధారణ పుడ్డింగ్‌లను చిక్కబరచడానికి వాడతారు. అయితే వీటి కంటే ఖరీదు తక్కువగా ఉండే సబ్జా గింజల్ని దేశీయ సూపర్‌ఫుడ్‌గా వినియోగించొచ్చని అంటున్నారు నిపుణులు. ఎక్కువ ప్రొటీన్, తక్కువ కెలొరీలు ఉన్న ఇవి ఒంట్లో వేడిని నియంత్రించడంతోపాటు అవసరమైన శక్తినీ ఇస్తాయి. ఈ గింజల్లో ఐరన్ ఫైబర్ పుష్కలంగా ఉండి జీర్ణవ్యవస్థ పనితీరునీ మెరుగుపరుస్తాయి.



**కాలే- పాలకూర ...** కాలే సూపర్ ఫుడ్ మాత్రమే కాదు. వంటకాలకు ప్రత్యేక రుచినీ అందిస్తుంది. దీనికి ప్రత్యామ్నాయం అదే విధమైన పోషకాలు, రుచితో ఊడిని ఇండియన్ సూపర్‌ఫుడ్ పాలకూర. విటమిన్ ఎ,సి,కెలతో పాటు ఇనుము, కాల్షియం, మెగ్నీషియం వంటి ఖనిజాలు శక్తిమంతమైన యాంటీఆక్సిడెంట్లతో నిండి ఉంది. బచ్చలికూర కూడా కాలేకు గొప్ప ప్రత్యామ్నాయంగా పనిచేస్తుంది. అదే విధమైన ఆరోగ్య ప్రయోజనాలనూ, రుచినీ అందిస్తుంది.



**క్వినోవా- ముతక గోధుమ రవ్వ ...** ప్రోటీన్, ఫైబర్‌లు ఎక్కువ ఉండే క్వినోవాను తీసుకోవడం మంచిదే కానీ, దానికి ప్రత్యామ్నాయంగా ముతక గోధుమ రవ్వనూ వాడుకోవచ్చు. ఇందులో మెగ్నీషియం, ఐరన్, బి విటమిన్లతో పాటు ప్రోటీన్, ఫైబర్, పలు రకాల ఖనిజ లవణాు దండిగా ఉంటాయి. క్వినోవాలనే ముతక గోధుమ రవ్వ కూడా తొమిది ముఖ్యమైన అమైనో ఆమ్లాలతో కూడిన పూర్తి ప్రోటీన్ ఆహారం. శాకాహారులు మంచి ఎంపిక.



**మకా వేర్లు :** పెరూ దేశానికి చెందిన మకా వేర్లు అంతర్జాల ట్రెండింగ్ ఆహారాల్లో సూపర్‌ఫుడ్‌గా దూసుకుపోతున్నాయి. ఇవి మెనోపాజ్ దశలో హార్మోన్ల అసమతుల్యతను సరిచేయగలవు. మెదడు ఆరోగ్యాన్నీ, జీవనక్రియల్నీ మెరుగుపరుస్తాయి. మన దేశంలో దొరకడం కాస్త కష్టమే. లభించినా ఖరీదు ఎక్కువే. అయితే దీనికి ప్రత్యామ్నాయంగా శతావరిని వాడొచ్చు. దీన్నే ఆస్పరాగస్ అని కూడా అంటారు. ఇది మాకా వేర్లకంటే అద్భుత ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. ఇందులో ప్రోటీన్, కార్బోహైడ్రేట్స్ థయామిన్, విటమిన్ సి.ఇ.కె. క్యాల్షియం, ఇనుము మాంగనీస్ వంటి పోషకాలు ఎక్కువ. ఒత్తిడి, కుంగుబాటుల్ని అదుపులో ఉంచుతుంది. అజీర్తి, గుండెల్లో మంట మూడ్ స్వింగ్స్ వంటివాటిని తగ్గి)స్తుంది.



